తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త







# పవిత్రంగా పవిత్రమాలలు

## మూలవర్లకు, పరివారదేవతలకు సమర్పణ

తిరుమల, ఆగస్టు 9ప్రభాతవార్తప్రతినిధి:
వైఖానస ఆగమోక్తంగా శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో జరుగుతున్న పవిత్రోత్సవాల్లో రెండవరోజు మంగళవారం పవిత్రమైన పవిత్రమాలలను భక్తితో సమర్పించారు. శ్రేష్టమైన జాతిపత్తి మొక్కలనుంచి సేకరించిన దారాలతో తయారుచేసిన పవిత్రమాలలు సమర్పించారు. సాయంత్రం 6గంటల నుంచి 7వరకు పవిత్రమాలలు ధరించిన ఉత్సవమూర్తులు శ్రీదేవిభూదేవిసమేత శ్రీమలయప్పస్వామి ఆలయ నాలుగుమాఢవీధుల్లో ఊరేగి భక్తులకు దర్శనమిచ్చారు.

# శాస్త్రోక్తంగా శ్రీవకుళమాత ఆలయ మండలాభిషేకం



తిరుపతిరూరల్, ఆగస్టు 9 ప్రభాతవార్త:
శ్రీ వకుళమాత ఆలయ మండలపూజను పండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. మండల పూజలో రాష్ట్ర విద్యుత్, అటవీ, భూగర్భ గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సతీ సమేతంగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసారు. తిరుపతి సమీపంలోని పేరూరు బండపై వెలసిన శ్రీవకుళమాత ఆలయ మండలాభిషేకం మంగళవారం వైభవంగా జరిగింది. ముందుగా గర్భాలయంలో శ్రీవకుళమాత మూలమూర్తికి, ఉత్సవమూర్తిని యాగశాలకు వేంచేపు చేసి కలశస్థాపన, కలశపూజ, పుణ్యాహవచనం, విష్వక్సేనారాధన, సంకల్పం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శాంతి హోమం చేసారు. టిటిడి వైఖానస ఆగమ సలహాదారు శ్రీవేదాంతం విష్ణుభట్టాచార్యులు ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరిగాయి. మండలాభిషేకంలో భాగంగా మంగళవారం ఉదయం 8:30గంటలకు పుణ్యాహవచనం, యాగశాల వైదిక కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం 11:30 గంటలకు అమ్మవారికి స్నపన తిరు మంజనం, మధ్యాహ్నం 12:30గంటలకు అలంకారం, మంత్రపుష్పం, తీర్థప్రసాద వినియోగం చేసారు. మండల పూజ అనంతరం మంత్రి పెద్దిరెడ్డి మాట్లాడుతూ తిరుపతి సమీపంలో ఉన్న శ్రీవకుళమాత ఆలయం దినదినాభివృద్ధి చేందుతుందని తెలిపారు. శ్రీవారిని, పద్మావతి అమ్మవారిని దర్శించుకున్న భక్తులు శ్రీవకుళమాత అమ్మవారిని కూడా దర్శిస్తున్నారని పేర్కొన్నారు. శ్రీవకుళమాత ఆలయ మండల పూజలో పెద్దఎత్తున భక్తులు పాల్గొని, అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యులు పోకల అశోక్‌కుమార్, ప్రత్యేక శ్రేణి డిప్యూటీ ఇవో వరలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల ఆర్థికాభివృద్ధికి పెద్దపీట

## - జడ్పీ ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు



ప్రపంచ ఆదివాసి దినోత్సవంలో మాట్లాడుతున్న జడ్పీ ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు.

చిత్తూరు, ఆగస్టు 9 ప్రభాతవార్త:
గిరిజనుల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని జడ్పీ ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు పేర్కొన్నారు. కలెక్టరేట్‌లోని డిఆర్‌డిఎ సమావేశభవనంలో మంగళవారం గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో జరిగిన ప్రపంచ ఆదివాసి దినోత్సవంలో జడ్పీ ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, కలెక్టర్ హరినారాయణన్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో జడ్పీ ఛైర్మన్ మాట్లాడుతూ రాజ్యాంగం ద్వారా గిరిజనులకు కల్పించిన హక్కులను ప్రభుత్వం పారదర్శకంగా అమలు చేస్తోందన్నారు. రాజ్యాంగంలో గిరిజనుల హక్కులు, చట్టాలు పొందుపరచడం జరిగిందని అందుకు అనుగుణంగానే సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి గిరిజనులకు అన్ని పథకాలను అమలు చేసి వంద శాతం న్యాయం చేస్తున్నారన్నారు. గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి వాలంటీర్ల ద్వారా ప్రతి ఇంటికి అర్హులైన వారందరికీ సంక్షేమ ఫలాలను ప్రభుత్వం అందిస్తోందన్నారు. అలాగే రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్ల ప్రకారం రాజకీయాలు, నామినేటెడ్ పోస్టుల్లో గిరిజనులకు వంద శాతం సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి న్యాయం చేస్తున్నారన్నారు. ప్రభుత్వ పథకాల పంపిణీలో అక్కడక్కడ చిన్న పొరబాట్లతో జాప్యం జరిగినా అర్హులైన వారందరికీ పథకాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకొంటుందన్నారు. కలెక్టర్ హరినారాయణన్ మాట్లాడుతూ ప్రభుత్వం నవరత్నాలు పథకం ద్వారా గిరిజనులు అన్ని విధాలుగా ఆర్థికంగా ముందుడుగు వేయడానికి శ్రీకారం చుట్టిందన్నారు. గిరిజన మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి చేయూత, ఆసరా, వైఎస్ఆర్ పెన్షన్లు, జగనన్న ఇళ్ళ నిర్మాణాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. అలాగే ప్రభుత్వం విద్య, వైద్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. నాడు-నేడు పథకం కింద ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తోందన్నారు. అలాగే గిరిజన సంక్షేమ వసతి గృహాలను గురుకుల పాఠశాలలుగా మార్చడం జరిగిందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ పథకం ద్వారా 3 వేల రకాల జబ్బులకు ఉచిత వైద్యం అందించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని గిరిజనులు ఆర్థికంగా ముందడుగు వేయాలన్నారు. ఈ సందర్భంగా అటవీ హక్కుల చట్టం-2005 సంవత్సరం కంటే ముందు నుండి వ్యవసాయం చేసుకొంటున్న ఏడు మంది రైతులకు జడ్పీ ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు భూపట్టాలను పంపిణీ చేశారు. అలాగే టెన్త్ పరీక్షల్లో 520 మార్కుల కంటే ఎక్కువ మార్కులు సాధించిన నలుగురు గిరిజన విద్యార్థులకు కలెక్టర్ హరినారాయణన్, జడ్పీ ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు ఒకొక్కరికి ఎస్టీ కార్పొరేషన్ తరపున ప్రోత్సాహకంగా 2 వేల రూపాయలను అందజేశారు. అలాగే గిరిజన జయభేరి మాసపత్రిక ఏడు వసంతాలు పూర్తి చేసుకొన్న నేపథ్యంలో జడ్పీ ఛైర్మన్ గిరిజన జయభేరి మాసపత్రికను విడుదల చేశారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్, జిల్లా రెవెన్యూ అధికారి రాజశేఖర్, జడ్పీ సిఇఒ ప్రభాకర్‌రెడ్డి, జిల్లా గిరిజన సంక్షేమ, సాధికారత అధికారి ఎ.మూర్తి, జడ్పీ వైస్ ఛైర్మన్ రమ్య, సమాచార శాఖ ఇన్‌ఛార్జీ డిడి పద్మజ, గిరిజన సంఘాల నాయకులు సుగుణమ్మ, రాము, చిరంజీవి, గిరిజన సంక్షేమశాఖ అధికారులు, వసతి గృహాల

# ప్రజల సంక్షేమానికి అగ్రపీటం

## - డిప్యూటీ సిఎం నారాయణస్వామి



ఎస్ఆర్ఆర్ పంచాయతీలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో డిప్యూటీ సిఎం నారాయణస్వామి, ఆర్టీసీ వైస్ ఛైర్మన్ విజయానందరెడ్డిలు.

పాలసముద్రం, ఆగస్టు 9 ప్రభాతవార్త:
సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రజా సంక్షేమానికి అగ్రపీఠం వేసి పలు పథకాలను అమలు చేస్తున్నారని ఈ పథకాలను అన్ని వర్గాల ప్రజలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని డిప్యూటీ సిఎం నారాయణస్వామి, రాష్ట్ర ఆర్టీసీ వైస్ ఛైర్మన్ విజయానందరెడ్డిలు పిలుపునిచ్చారు. పాలసముద్రం మండలం ఎస్ఆర్ఆర్ పంచాయతీ పరిధిలో మంగళవారం జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో డిప్యూటీ సిఎం నారాయణస్వామి, ఆర్టీసీ వైస్ ఛైర్మన్ విజయానందరెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సిఎం, ఆర్టీసీ వైస్ ఛైర్మన్ ఇంటింటికి వెళ్ళి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. ప్రజల నుండి వచ్చిన సమస్యలను సత్వరం పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని అధికారులను డిప్యూటీ సిఎం ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసీ అన్బు, ఎంపిపి శ్యామల, తహసిల్దారు బాబు, ఎంపిడిఓ మురళీమోహన్, వివిధ శాఖల ఎఇలు, ఉపాధి ఎపిఓ, సచివాలయ సిబ్బంది, వైకాపా నాయకులు పాల్గొన్నారు.

# ఆస్తి పంచివ్వలేదని తల్లి హత్య

## తనయుడిని అరెస్టు చేసిన పోలీసులు



హత్యకు గల కారణాలను వివరిస్తున్న డిఎస్పీ రాజగోపాల్‌రెడ్డి

గూడూరు, ఆగస్టు 9 ప్రభాతవార్త
ఆస్థి పంచి ఇవ్వలేదనే కోపంతో కక్షపెంచుకొని కన్నతల్లినే కిరాతకంగా హత్య చేసిన కసాయి కొడుకుని గూడూరు పోలీసులు కటాకటాల్లోకి పంపారు. ఈమేరకు హత్య కేసులో ముద్దాయిని అరెస్టు చేసినట్లు మంగళవారం డిఎస్పీ రాజగోపాల్‌రెడ్డి మీడియాకు వెల్లడించారు. గూడూరు ఒకటో పట్టణ పోలీసుస్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఎస్పీ రాజగోపాల్‌రెడ్డి కేసు వివరాలను వెల్లడించారు. ఆగస్టు 6వ తేది సాయంత్రం గూడూరు రెండో పట్టణ పరిధిలోని ఎగువవీరారెడ్డిపల్లిలో నివాసం ఉంటున్న నావూరు జ్ఞానమ్మ హత్యకు గురైనట్లు పోలీసులకు సమాచారం అందిందన్నారు. హత్య కేసు నమోదు చేసి గూడూరు పట్టణ ఇన్‌చార్జ్ సిఐ శ్రీనివాసులురెడ్డి సారధ్యంలో దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మృతురాలు నావూరు జ్ఞానమ్మ భర్త పెంచలయ్య గతంలో గూడూరు వివేకానందరోడ్డులో ముఠా యూనియన్‌లో లైసెన్సు కూలీగా పనిచేస్తూ ఉండేవాడని తెలిపారు. ఆయనకు పోటుపాళెం సమీపంలో 95సెంట్లు పొలము, గాంధీనగర్ వద్ద ఇంటి స్థలం ఉందన్నారు. కోవిడ్‌తో పెంచలయ్య చనిపోవడంతో భర్త సంపాదించిన డబ్బులతో జ్ఞానమ్మ జీవనం సాగిస్తుందన్నారు. అయితే జ్ఞానమ్మ వద్ద సొమ్ము, ఆస్థి కోసం పెద్ద కుమారుడు నావూరు నరసింహులు తరచూ గొడవ పడేవారని తెలిపారు. చిన్నకుమారిడికి, కుమార్తెకు ఆర్థికంగా సాయం అందిచేదనే భావనతో తనకు ఎలాంటి సాయం దక్కడం లేదని, తండ్రి సంపాదించిన ఆస్థి తనకు ఇవ్వాలని నరసింహులు పట్టుబట్టేవాడని దర్యాప్తులో తేలిందన్నారు. ఆస్థి ఇచ్చేందుకు నిరాకరించడంతో కన్నతల్లిని నరసింహులు కిరాతకంగా హత్యచేశాడని తెలిపారు. తల్లి చనిపోతే తండ్రికి చెందిన ముఠా లైసెన్సు బిళ్ళ, పొలము పెద్ద కొడుకైన తనకే చెందుతుందని కూరగాయాలు కోసే కత్తితో హత్యచేసి పరారయ్యాడన్నారు. హత్య చేసి పరారైన నరసింహులను పట్టుకుని కోర్టు హాజరుపరిచనట్లు డిఎస్పీ తెలిపారు. ఈకేసును చేదించడంలో ప్రతిభ కనపరిచిన సిఐ శ్రీనివాసులురెడ్డి, ఎఎస్ఐ ఝాన్సీ, హెడ్ కానిస్టేబుల్ చిరంజీవి, వెంకటేశ్వర్లు, రాజు, కానిస్టేబుల్ మస్తాన్‌లను డిఎస్పీ అభినందించారు.

## నాటు బాంబుల కేసులో

# ఒకరు అరెస్టు

## ఏడు నాటు బాంబులు స్వాధీనం

గంగవరం, ఆగస్టు 9, ప్రభాతవార్త :
నాటు బాంబుల కేసులో ఒకరిని అరెస్టు చేసి అతని వద్ద నుండి ఏడు నాటు బాంబులు స్వాధీనం చేసుకున్నట్లు సిఐ అశోక్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండ లంలోని కలగటూరు హరిజనవాడకు చెందిన తోటి మారప్ప కూలీ పనులతో పాటు పాడి పశువులను పోషించుకొనేవాడు. ఈ నేపథ్యంలో ఈ నెల 6న మారప్ప పశువులను మేపడం కోసం తన పశువులను తోలుకొని గ్రామ సమీపంలోని పాండవుల గుట్ట వద్ద మేపుతుండగా నాటు బాంబు పేలి ఓ పాడి పశువు మృతి చెందింది. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయగా పెద్దపంజాణి మండలం బసవరాజుకండ్రిగకు చెందిన చెంగల్రాయప్ప అనే వ్యక్తి తన పొలంలో అడవి పందుల కోసం రాత్రి సమయంలో ఎనిమిది చోట్ల నాటు బాంబులను అమర్చి పగలు తీసేసేవాడని అయితే ఒక చోట మాత్రం నాటు బాంబును తొలగించడం మరచిపోయాడని ఆయన తెలిపారు. దీంతో 6న ఉదయం మారప్ప పశువులు మేత కోసం వెళ్ళి చెంగల్రాయప్ప పొలంలో అమర్చిన నాటుబాంబును నమలడంతో ఈ ప్రమాదం జరిగిందని పేర్కొన్నారు. నాటు బాంబులను అమర్చిన చంగల్రాయప్ప(69)ను అరెస్ట్ చేసి అతని వద్ద నుండి ఏడు నాటు బాంబులను స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించినట్లు ఆయన తెలిపారు.

# నిబంధనలు తూచ్...!

## ఆక్రమణలు తొలగించకనే రోడ్డు నిర్మాణం!

## పట్టించుకోని అధికారులు



కోట, ఆగస్టు 9 ప్రభాతవార్త
కోట, వాకాడు, చిల్లకూరు మండలాల మీదగా తూపలిపాళెం వరకు డబుల్ రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయి. చిల్లకూరు మండలం పల్లమాల నుంచి ప్రారంభమైన ఈపనులు వాకాడు మండలం తూపిలిపాళెం వరకు జరగాల్సి ఉంది. ఆమేరకు ఈపనులకు ప్రభుత్వం రూ.17 కోట్లును మంజారు చేసింది. అయితే ఈ రోడ్డు పనులను చేసే ముందుగా రోడ్డుకి రెండు వైపుల ఉన్న విద్యుత్ సంభ్తాలను తొలగించి రోడ్డు నిర్మాణ పనులు చేయాల్సి ఉంది. కాని ఇక్కడ కాంట్రాక్టర్ విద్యుత్ సంభాలు తొలగించకనే పనులు చేయిండం పట్ల సూమారు 15 గ్రామాల ప్రజలు ఆర్అండ్‌బి అధికారుల తీరును తప్పుపడుతున్నారు. మరో పక్క రోడ్డును ఆక్రమించుకుని రైతులు పొలాలు చేస్తున్నారు. అవీ కాని ఇతర ఆక్రమణలు తొలగించకపోవడంపై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. రోడ్డుపై కంకర తొలిన తరువాత బాగా మార్జిన్‌లో నీళ్ల తడపాల్సి ఉండగా ఆ పనులు కూడా నామామాత్రంగా చేస్తున్నారని విమర్శలు వినవస్తున్నాయి. రోడ్డ మధ్యలో విద్యుత్ స్థంభాలు తొలిగించకపోవడంతో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి. గూడూరు .. దుగ్గరాజపట్నం డబుల్ రోడ్డ పనుల విషయంలో కూడా అక్కడ అధికారులు రోడ్డుపై ఉన్న విద్యుత్ సంభ్తాలను తోలగించకనే పనులు చేసిన విషయాన్ని ఇక్కడ ప్రజలు గుర్తు చేస్తున్నారు. మరో పక్క రోడ్డు నిర్మాణ పనులు జరిగే ప్రాంతాంలో రోడ్డు నిర్మాణంలో ఉంది.. సూచిక బోర్డులు సైతం ఏర్పాటు చేయలేదు. రోజు రోడ్డు పనులు పర్యేవేక్షించి అధికారులకు కనీసం ఈనిబంధన కూడా తెలియదా అని ప్రజలు ఆరోపిస్తున్నారు. కోట్లు రూపాయలతో చేపట్టి పనులు నాణ్యతగా ఉండాలని ప్రజలు కోరుతున్నారు.

**ఆర్అండ్‌బి. డి ఇ వివణ:**
17 కోట్ల రూపాయాలతో జరుగుతున్న డబుల్ రోడ్డు పనులల్లో నిబంధనల ఉల్లఘిస్తున్నారని ఆరోపణలపై ఆర్అండ్‌బి డిఇ అరుణమ్మను ప్రభాతవార్త వివరణ అడగగా విద్యుత్ స్తంభాలు తొలగించామని విద్యుత్ శాఖ అధికారులకు డిపాజిట్ కూడ చేసి ఉన్నామని చెప్పారు. రోడ్డు రిపేరులో ఉంది.. అని సూచిక బోర్డు ఏర్పాటు చేయిస్తామని తెలిపారు. నింబధనల మేరకు పనులు చేయడం జరుగుతుందన్నారు. ఇదే విషయమై కాంట్రాక్టర్ మల్లా రెడ్డి మాట్లాడుతూ ఆక్రమణులు తొలగించి పనులు చేస్తున్నామని చెప్పారు.

## ఉష్ణోగ్రతలు
9/8/2022



- తిరుపతి 31 డిగ్రీలు
- చిత్తూరు 33 డిగ్రీలు
- మదనపల్లి 27 డిగ్రీలు
- శ్రీకాళహస్తి 33డిగ్రీలు
- వెంకటగిరి 34 డిగ్రీలు
- గూడూరు 34 డిగ్రీలు

## బంగారం ధరలు
9/8/2022



22 క్యారెట్స్ 1గ్రాము రూ. 4,850
24క్యారెట్స్ 1గ్రాము రూ.5,290

## కోడిగ్రుడ్ల ధరలు
9/8/2022



కోడిగ్రుడ్డు :రూ.5.00
1 డజను: రూ.60.00

# త్వరగా స్వామి దర్శనం చేయించే దిశగా కార్యాచరణ



ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:
"ఏడుకొండలవాడ వేంకటరమణా, ఆపదమొక్కుల వాడ అనాధరక్షకా గోవిందా గోవింద" అంటూ తిరుమలకు చేరుకునే సామాన్య భక్తులకు మరింత త్వరగా స్వామివారి దర్శనం చేయించే దిశగా టిటిడి అధికారులు కార్యాచరణ సిద్ధం చేస్తున్నారు. అంతేగాక గంటలతరబడి వైకుంఠం కంపార్టుమెంట్లలో వేచిఉండే సమయాన్ని తగ్గించాలని కసరత్తు చేస్తున్నారు. ఆ దిశగా టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. కొండకు చేరుకున్న సామాన్యభక్తులకు మరింత సులభంగా, సాఫీగా దేవదేవుని దర్శనం చేయించాలనే ఇఓ ఏవి ధర్మారెడ్డి ఆలోచనకు త్వరలోనే శ్రీకారం చుట్టనున్నారు. ఆన్‌లైన్‌లో జారీచేస్తున్న ప్రత్యేక ప్రవేశ దర్శనాలతో బాటు వర్చువల్ సేవా టిక్కెట్లు కలిగిన భక్తులకు దర్శన సమయానికి రెండుగంటలు ముందు తిరుమలకు చేరుకుంటే నేరుగా క్యూలైన్లద్వారా ఆలయంలోనికి అనుమతించాలనేది ఇప్పుడు యోచిస్తున్నారు. దీనివల్ల కంపార్టుమెంట్ క్యూలైన్‌లో వేచివుండాల్సిన అవసరం ఉండదు. దర్శన సమయం ప్రకారం కొండపైకి వచ్చిన భక్తులకు నిర్ణీత సమయంలో శ్రీవారి దర్శనం కల్పించవచ్చునేది టిటిడి ఆలోచన. ఇప్పటికే తిరుమలలో వయోవృద్ధులు, వికలాంగులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న భక్తులకు సులభంగా ,సాఫీగా దేవుని దర్శనం చేయించేలా ప్రత్యేక క్యూలైన్‌లను ఆలయానికి సమీపంలోంచే నిర్వహిస్తున్నారు. భక్తులను ఈ ప్రత్యేక క్యూలైన్‌లో రోజుకు సరాసరి వెయ్యిమంది వరకు భక్తులను దర్శనానికి అనుమతించి కేవలం అర్ధగంట వ్యవదిలో ఎలాంటి తోపులాట, ఇబ్బందులు లేకుండా చూస్తున్నారు. ఇంకా చంటిపిల్లల తల్లిదండ్రులు, కల్యాణోత్సవం సేవ భక్తులు, ఆర్మీ తదితర భక్తులకు సుపథం మార్గంలో అనుమతించి మరీ దగ్గరగా క్యూలైన్లద్వారా ఆలయంలోనికి చేరుకునేలా చూస్తున్నారు. ఇప్పుడు అన్ని రకాల సేవా టిక్కెట్లు, దర్శన టిక్కెట్లను టిటిడి ఆన్‌లైన్‌లోనే జారీచేసి సమయం కేటాయిస్తుండంటతో సామాన్యభక్తులు మరింతగా సంతృప్తి చెందుతున్నారు.

# మువ్వన్నెల వెలుగులతో రాయలవారి కోట రాజసం

## ఆగస్టు 15 వరకు "కోట .. మ్యూజియం" ఉచిత ప్రవేశం



చంద్రగిరి, ఆగస్టు 9 ప్రభాతవార్త:
చారిత్రాత్మక చంద్రగిరి రాయలవారి కోట మువ్వన్నెల విద్యుద్దీప కాంతుల వెలుగులలో తన రాజసంతో తన ఠీవిని ప్రదర్శిస్తున్నది. రాయలవారి కోటలో "ఆజాదీకా అమృత్ మహోత్సవ్" కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆర్కియాలజీ విభాగం సిఎ బాలకృష్ణారెడ్డి కోటను అద్భుతంగా తీర్చిదిద్దారు. ఆయన మాట్లాడుతూ ఆగస్టు 15 వరకు సందర్శకులను ఉచితంగా అనుమతిస్తున్నట్లు వెళ్ళడించారు. అసిస్టెంట్ ఆర్కియాలజీ ఆఫీసర్ సంతాస్ రాయ్, సిబ్బంది పాల్గొన్నారు.

# తిరుపతి డివిజన్

## అన్న భూమిని అమ్మేసిన తమ్ముడు!

బైరెడ్డిపల్లె, ఆగస్టు 9 ప్రభాతవార్త : తన అన్నకు తెలియకుండా అన్న భూమిని అమ్మేసిన తమ్ముడు ఉదంతం మంగళవారం వెలుగులోనికి వచ్చింది. బాధితులు తహశీల్దార్‌కు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు ఇలావున్నాయి. బైరెడ్డిపల్లె మండలం దేవదొడ్డ రెవెన్యూ గ్రామ పరిధిలోని కూటాల వంకలో కాపురమున్న అబ్దుల్ ఖాదర్‌కు ఇద్దరు కుమారులు. రఫీ, హనీఫ్, అబ్దుల్ ఖాదర్‌కు 5.44 ఎకరాల విస్తీర్ణం గల భూములు కలవు. ఆ భూములలోనే ఇల్లు కట్టుకుని, పంటలు పండించుకుని బ్రతుకుతున్నారు. ఇటీవల తండ్రి అబ్దుల్ ఖాదర్ మరణించారు. తండ్రి పేరుతో వున్న 5.44 ఎకరాల భూమిని అన్న, దమ్ములు సమానంగా పంచుకోవాలి. కానీ తమ్ముడు అనీఫ్ అన్న రఫీకి తెలియకుండా మొత్తం భూమిని బంగారుపాళ్యం సచివాలయంలో జూనియర్ అసిస్టెంటు షాదిక్ నాలుగు లక్షల రూపాయలకు అమ్మేశాడు. రెవెన్యూ అధికారులను లోబరుచుకుని ఆ భూమిని తన భార్య పేరుతో పాసు పుస్తకం పొందాడు. అన్న రఫీకి ఇల్లు ఖాళీ చేయమని అధికారుల ద్వారా ఒత్తిడి తెస్తున్నారని రెవెన్యూ అధికారులకు అన్న వివరించాడు. దీంతో తహశీల్దార్ కుమార్‌స్వామి మాట్లాడుతూ ఈ సంఘటనపై సమగ్ర విచారణ జరిపించి చర్యలు తీసుకుంటామన్నారు.

## వీధి దీపాలు లేక ఇబ్బందులు



శ్రీకాళహస్తిరూరల్, ఆగస్టు 9 ప్రభాతవార్త : శ్రీకాళహస్తి-తిరుపతి మార్గంలో ఉన్న తొండమనాడు ఆర్చి నుంచి గ్రామం వరకు వీధి దీపాలు లేకపోవడంతో రాత్రివేళల్లో గ్రామస్తులు, ద్విచక్రవాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తొండమనాడు, సమీప గ్రామాల నుంచి పక్కనే కూతవేటు దూరంలో ఉన్న ఓ శీతలపానీయాల కంపెనీలో కొందరు మహిళలు విధులు ముగించుకుని రాత్రివేళ ఇంటికి చేరుతారు. ఇక గ్రామం నుంచి శ్రీసిటీలో ఉన్న కంపెనీల్లో పలువురు మహిళలు పనిచేసి రాత్రి వేళల్లో తమ ఇంటికి చేరుకోవాలంటే తొండమనాడు ఆర్చి నుంచి గ్రామానికి వెళ్ళాల్సి ఉంది. ఇంతకు ముందు వీరిని కంపెనీ యాజమాన్యం తమ బస్సుల్లో వారివారి గ్రామాలకు చేర్చుతూ వుండేది. మరి ఆ శ్రీసిటీ వాహనాలు హైవే రోడ్డులోనే మహిళలను దించేసి వెళ్ళుతున్నాయి. ఈనేపథ్యంలో ఈమార్గంలో పూర్తిగా వీధి దీపాలు లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇకనైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి వీధి దీపాలు వేయించి సమస్యను పరిష్కరించాల్సి ఉంది.

## 11న కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయండి



శ్రీకాళహస్తి, ఆగస్టు 9 ప్రభాతవార్త : ఈనెల 11న తిరుపతి కలెక్టరేట్ కార్యాలయ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఏపిటిఎఫ్ తిరుపతి జిల్లా శాఖ అధ్యక్షులు బి.మురళీకృష్ణ, ప్రధాన కార్యదర్శి బి.బాలసుబ్రమణ్యంలు పిలుపునిచ్చారు. ఈసందర్భంగా వీరు మాట్లాడుతూ దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి ఈనెల 11న నిర్వహించనున్న కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయాలని కోరుతూ తూర్పు పోలీస్ స్టేషన్‌లో పోలీసులకు వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా ఏపిటిఎఫ్ జిల్లా అధ్యక్ష్య, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ 100రోజుల ఉద్యమ కార్యాచరణ ఐదో దశ ఉద్యమంలో భాగంగా ఈనెల 11న జిల్లా కలెక్టరేట్‌లో రాష్ట్ర వ్యాప్తంగా ముట్టడిస్తున్నట్లు తెలిపారు. సిపిఎస్‌రద్దు చేసి పాత పెన్షన్ అమలుచేయడం, 3,4,5 తరగతుల విలీనం నిలిపివేయాలని, అన్ని పాఠశాలల్లో తెలుగు, ఆంగ్లమాధ్యమం కొనసాగించాలని, జివోనంబర్ 117ను రద్దు చేయాలన్నారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు రావాల్సిన పిఎఫ్, ఏపిజిఎల్ఐ, మెడికల్‌రీఎంబర్స్‌మెంట్ బిల్లులు చెల్లించాలన్నారు. పిఆర్‌సిలో 27శాతం ఫిట్‌మెంట్ కంటే అధికంగా ఉండేటట్లు ప్రకటించాలని కోరారు. జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌లో ఏపిటిఎఫ్‌కు సభ్యత్వం కల్పించాలని కోరారు.

## ప్రత్యామ్నాయ పంటలపై రైతుల ఆసక్తి
### -విస్తారంగా సజ్జపంటసాగు

తొట్టంబేడు, ఆగస్టు 9 ప్రభాతవార్త : మండలంలో అన్నదాతలు ప్రత్యామ్నాయ పంటలపై ఆసక్తిచూపుతున్నారు. ఈనేపథ్యంలో ప్రతి ఏడాది వినాయకచవితి పండుగకు ముందు అన్నదాతలు సజ్జపంటను సాగుచేయడం ఆనవాయితీ. ఈనేపథ్యంలో శ్రీకాళహస్తి, తొట్టంబేడు, కెవిబిపురం, బుచ్చినాయుడుకండ్రిగ మండలాల్లో సజ్జపంటను విస్తారంగా సాగుచేశారు. ఎక్కడ చూసినా సజ్జపంట సాగు కనిపిస్తోంది. దీంతో అన్నదాతలు వినాయకచవితికి లంభోదరుడి అలంకరణలో ఇవి ఎంతగానే ఉపయోగపడుతాయి. అన్నదాతలు సజ్జపంటను సిద్ధం చేసే దశలో నిమగ్నమై ఉన్నారు. వచ్చేనెల 2వతేదీన వచ్చే వినాయకచవితి పండుగకు అన్నదాతలు సిద్ధమవుతున్నారు.

## లారీకింద పడి వ్యక్తి మృతి



శ్రీకాళహస్తి, ఆగస్టు 9 ప్రభాతవార్త : శ్రీకాళహస్తి-రేణిగుంట మధ్య ఆరులేన్ల రోడ్డు నిర్మాణ పనులుయుద్ద ప్రాతిపదికపై జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఏర్పేడు మండల కేంద్రానికి సమీపంలో సీతారాంపేట ఉంది. ఇక్కడ పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఇక్కడ వెంకటగిరికి యువకుడు సందీప్ (25) సూపర్‌వైజర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. మంగళవారం యథావిధిగా పనులు జరుగుతున్నాయి. టిప్పర్లతో మట్టి తోలుతున్నారు. మట్టి తరలించే సమయంలో లారీ వెనుక పర్యవేక్షిస్తున్న సందీప్ ప్రమాదవశాత్తు వెనుక చక్రాల కింద పడ్డారు. దాంతో అక్కడికక్కడే సందీఫ్ మృతి చెందినట్లు వివరించారు. మృతదేహాన్ని శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిమిత్తం కుటుంబసభ్యులకు అప్పగించారు.

## ఆడిపొంగళ్ళ సందర్భంగా అన్నదానం



శ్రీకాళహస్తి, ఆగస్టు 9 ప్రభాతవార్త : పట్టణంలోని 33వ వార్డులో వెలసిన గంగమ్మ ఆలయం వద్ద మంగళవారం ఆడిపొంగళ్ళు సందర్భంగా శ్రీకృష్ణచారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకులు మునికృష్ణారెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆకలిగా ఉన్న వారికి అన్నం పెట్టేదానిలో ఉన్న సంతోషం ఎందులోను లేదన్నారు. ప్రతి ఒక్కరు భగవద్గీతను చదవడం అలవాటు చేసుకోవాలని పేర్కొ న్నారు. కార్యక్రమంలో వైపాపా నాయకులు మధురెడ్డి, లక్ష్మీపతిరెడ్డి, సుబ్రమణ్యంరెడ్డి, మునిశేఖర్, దాముర్డెడ్డి, డిల్లీబాబు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థికసాయం

శ్రీకాళహస్తి, ఆగస్టు 9 ప్రభాతవార్త : పట్టణంలోని ఐఎఫ్‌టియు అనుబంధం ప్రగతిశీల ఆటో కార్మిక సంఘ నాయకుడు మృతిచెందడంతో కార్మికులందరు కలసి వారి కుటుంబానికి రూ.10వేలు ఆర్థిక సాయాన్ని కుటుంబసభ్యులకు అందించారు. ఆటో కార్మికుల సంక్షేమం కోసం వారి కష్టాలను, బాధలను తొలగించడం కోసం సంక్షేమ నిధిని ఏర్పాటుచేసి వారికి ఆర్థికసాయం అందిసానతమని ఐఎఫ్‌టియు డివిజన్ కార్యదర్శి సురేష్, డివిజన్ కార్యదర్శి మీర్జావలి, మురళీ తదితరులు పాల్గొన్నారు.

## తొండమనాడు పవిత్రోత్సవాలకు అంకురార్పణ



శ్రీకాళహస్తిరూరల్, ఆగస్టు 9 ప్రభాతవార్త : మండలంలోని తొండమాన్‌పురంలో వెలసిన తిరుమల తిరుపతి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీదేవి భూదేవి సమేత శ్రీప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయంలో పవిత్రోత్సవాల్లో భాగంగా నాలుగు రోజుల పాటు అంగరంగ వైభంగా నిర్వహించే పవిత్రోత్సవాలు మంగళవారం అంకురార్పణ కార్యక్రమంలో ప్రారంభమయ్యాయి. విష్ణుసేన ఆరాధన పుష్పాలతో పూజలు చేసి రక్షా ప్రత్యేక పూజలు నిర్వహించి దీప నైవేద్యం సమర్పించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా శ్రీకాళహస్తీశ్వరాలయ ట్రస్టుబోర్డు ఛైర్మన్ అంజూరుతారకశ్రీనివాసులు విచ్చేసి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం ఆలయ పూజా కార్యక్రమాల్లో డిప్యుటీ ఈవో దేవేంద్రబాబు, ఎఈఓ ఆర్.శ్రీనివాసులు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్‌రవికుమార్‌రెడ్డి, సదాశివ, ఆనంద్, సూపరింటెండెంట్ శ్రీనివాసులు మరియు గ్రామస్తులు సర్పంచ్ విజయభాస్కర్‌రెడ్డి, బలరామయ్య, గంగిరెడ్డి, నాధమునిరెడ్డి, బత్తెయ్య, క్రిష్ణయ్య, షణ్ముగం, అచ్యుత్, మహేష్, సుధీర్‌లు పాల్గొన్నారు.

# మానవత్వపు మనుగడకే ప్రమాదం!

### ఏళ్ళ తరబడి పించన్ కోసం నిరీక్షణ- వైకల్య బాధితురాలికి టీమ్ చేగు చేయూత



చంద్రగిరి, ఆగస్టు 9 ప్రభాతవార్త: గ్రామ స్థాయి అధికారుల నుండి జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారుల వరకు కమ్ముకున్న నిర్లక్ష్యపూరిత ధోరణి సమాజంలో మానవత్వపు మనుగడకే ప్రమాదకరంగా మారుతున్నది. వివరాలను పరిశీలిస్తే.. భగవంతుడి శాపమో పౌష్టికాహార లోపమో ఆమె శారీరక ఎదుగు దలను నిలువరించడంతో శక్తి హీనురాలిగా మిగిపోయింది. స్థానిక పాతపేట, కావమ్మగుడి వీధికి చెందిన పి.జయలక్ష్మి (52 ఏళ్ళు) అర్హత వున్నప్పటికీ సాంకేతిక సమస్యలతో పించన్ కోల్పోయి రెండేళ్ళకు పైగా ప్రభుత్వ అధికారుల సాయం కోసం ప్రాధేయపడుతున్నారు. శారీరకంగా తనను తాను నియంత్రించుకోని దుస్థితిని ఎదుర్కొంటూ బంధువుల సంరక్షణలో జీవితాన్ని వెళ్ళదీస్తున్నది. ఆమెలోని జన్యులోపాల కారణంగా శారీరక వైకల్యంతో భాధపడుతున్నది. ఈ నేపథ్యంలో 2013 డిశంబర్ నుండి అందుకుంటున్న పించన్ 2020 నాటికి ఆగిపోయింది. నాటి నుండి నేటి వరకు ఆగిపోయిన పించన్‌ను అధికా రులు పునరుద్ధరించలేకపోతున్నారు. బంధువుల సంరక్షణలో వున్న ఆమెకు వయస్సు పెరుగుతున్న ప్పటికీ ఆగిపోయిన పునరుద్ధరణకు నోచుకోవడం లేదు. పించన్ రాక మానసిక వేదన అనుభవిస్తున్న అభాగ్యురాలికి రాయల్ ఇన్‌ఫ్రాస్ట్ర క్చర్స్ అధినేత, చేగు గ్రూపు సంస్థల యజమాని చేగు ప్రశాంత్ గుప్తా తన టీమ్ చేగు సభ్యుల ద్వారా ప్రతి నెలా క్రమం తప్పకుండా బాధితురాలికి సరిపడా నెలసరి నిత్యవసర సరుకులను వితరణ చేస్తున్నారు. సమాజంలోని ఓ వ్యక్తి బాధిత మహిళ పట్ల కరుణ చూపుతున్నప్పటికీ ప్రభుత్వం మాత్రం సాంకేతిక సమస్య పేరిట నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరించడం ఏమిటనీ ప్రజలు నిలదీస్తున్నారు. బాధిత మహిళ వివరాలను పరిశీలిస్తే ఆధార్ నంబర్ 671910149639 అదేవిధంగా పించన్ పాత ఐడి నంబర్ 710039 కాగా కొత్త ఐడి నంబర్ 110710039 జాబితాలో పేరు వున్నప్పటికీ పించన్ మాత్రం అందడంలేదని వాపోతున్నారు. కనీసం జిల్లా కలెక్టర్ అయినా స్పందించి న్యాయం చేయగలరని సర్వత్రా ఆశిస్తున్నారు.

## మేయర్‌ను కలిసిన వరసిద్ధి వినాయక మహోత్సవ కమిటీ

### - చవితి నిమజ్జనానికి సహకరించాలని మేయర్‌ను కోరిన కమిటీ సభ్యులు



తిరుపతిరూరల్, ఆగస్టు 9 ప్రభాతవార్త: వినాయక నిమజ్జనానికి సహకరించాలని శ్రీవరసిద్ధి వినాయక మహోత్సవ కమిటీ సభ్యులు తిరుపతి మేయర్ డాక్టర్ శిరీషను కోరారు. ఈ మేరకు కమిటీ సభ్యులు మంగళవారం మేయర్ ఛాంబర్‌లో కలిసి వినతిపత్రం అందజేసారు. వినాయక సాగర్ అభివృద్ధి పనుల్లో భాగంగా సాగర్ మధ్యలో భారీగా 60 అడుగుల నాట్య గణపతి విగ్రహాన్ని నెలకొల్పాలని ప్రజల యొక్క చిరకాల వాంఛ అని, కావున విగ్రహ ఏర్పాట్లకు అవసరమైన సూచనలు చేయగలరని మేయర్‌ను కోరారు. నగర పరిధిలో సుమారు 1000కిపైగా మండపాలు ఏర్పాటు చేసి, పూజాధి కార్యక్రమాలు నిర్వహించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయని, వినాయక సాగర్ వద్ద నిమజ్జనం చేయడానికి అవసరమైన ఏర్పాట్లు చేయుటకు సహాయ సహకారాలు అందించాలని కోరారు. మేయర్ డాక్టర్ శిరీష మాట్లాడుతూ వినాయక నిమజ్జనానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తానని కమిటీ సభ్యులకు హామీ ఇచ్చారు. నగర ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సామంచి శ్రీనివాస్, గుండాల గోఫినాథ్‌రెడ్డి, మాగంటి గోపాల్‌రెడ్డి, ఈతమాకుల హేమంత్ కుమార్ యాదవ్, వెంకటేష్, ఆనంద్, కోట్టే సుబ్రమణ్యంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా నూతన సింహ వాహనం కరికోలం



పుత్తూరురూరల్, ఆగస్టు 9 ప్రభాతవార్త: పుత్తూరు పట్టణంలోని కార్వేటినగరం రోడ్డులో వెలసిన శ్రీ గ్రామదేవత ఆరేటమ్మ ఆలయానికి సింహ వాహనాన్ని పుత్తూరు పట్టణానికి చెందిన పి.నరసింహులుశెట్టి (విద్యుత్‌శాఖ విశ్రాంత ఉద్యోగి లైన్ ఇన్‌స్పెక్టర్) ఆలయానికి వితరణగా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఉన్న వాహనం మరమ్మతులకు గురైందని ఈ నేపథ్యంలో అమ్మవారికి నూతన సింహ వాహనాన్ని అందించినట్లు తెలిపారు. ఈ వాహనం సుమారు ఒక లక్ష పదివేల రూపాయలు అంచనా వ్యయం అయినట్లు వివరించారు. ఆలయ చైర్మన్ మనోహర్‌రెడ్డి నరసింహులుశెట్టిని పూలమాలలు వేసి శాలువలు కప్పి అభినందించారు. అనంతరం ఈ నూతన సింహ వాహనాన్ని ప్రత్యేక పుష్పాలతో అలంకరించి మంగళవాయిద్యాలు నడుమ పురవీధుల్లో కరికోలం ఆలయం నుంచి ఈ వాహనం కార్వేటినగరం రోడ్డు, కాపు వీధి, బజారు వీధుల మీదుగా ఊరేగింపు చేసి ఆలయానికి చేరుకుంది. ఈ కార్యక్రమంలో ఆరేటమ్మ ఆలయ మాజీ చైర్మన్ దొరస్వామిరెడ్డి, శివాలయం మాజీ చైర్మన్ కె.ప్రకాష్, విద్యుత్‌శాఖ విశ్రాంతి ఉద్యోగి గజేంద్ర వాహన శిల్పి దినేష్‌రెడ్డి, పుత్తూరు ఎంపీడీవో ఆఫీస్ ఇన్‌చార్జి ఈవోపీఆర్‌డీ రవికుమార్, మునిచంద్ర కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యువ పారిశ్రామికవేత్త శరద్‌వివేక్‌సాగర్‌కు సన్మానం



తిరుపతి, ఆగస్టు 9ప్రభాతవార్త: స్వామివివేకానంద సిద్దాంతాలతో యువతను చైతన్యవంతులను చేయడంతోబాటు యువ పారిశ్రామికవేత్తగా ప్రపంచ గుర్తింపు పొందిన ది డెక్స్‌టెరిటీ గోబల్ గ్రూప్ వ్యవస్థాపక సిఇఓ శరద్ వివేక్ సాగర్‌ను పిఆర్‌ఎస్‌ఐ తిరుపతి చాప్టర్ ఘనంగా సన్మానించింది. బీహార్ రాష్ట్రానికి చెందిన వివేక్‌సాగర్ రామకృష్ణ మిషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఆజాదికా అమృత్ మహోత్సవ్‌లో పాల్గొనేందుకు మంగళవారం సాయంత్రం తిరుపతికి వచ్చారు. 16ఏళ్ల వయసులో ఈయన ది డెక్స్‌టెరిటీ గ్లోబల్ గ్రూప్ సంస్థను ప్రారంభించారు. అన్నమాచార్య కళామందిరంలో శరద్ వివేక్ సాగర్‌ను పిఆర్‌ఎస్‌ఐ ఛాప్టర్ వైస్ ఛైర్మన్ డాక్టర్ జిఎస్ ప్రసాద్, తిరుపతి చాప్టర్ కార్యదర్శి డి.చంద్రమోహన్, కార్యవర్గ సభ్యులు ఆర్‌సికె రాజు, మాజీ ఛైర్‌పర్సన్‌స్వరాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

## ఆర్టీసీలో అప్రెంటిస్‌షిప్‌కు దరఖాస్తు చేసుకోండి!

### -ఐటిఐ అభ్యర్థులకు డిపిటిఓ చెంగల్‌రెడ్డి పిలుపు

తిరుపతి ప్రెస్‌క్లబ్, ఆగస్టు 9 ప్రభాతవార్త: ఏపిఎస్‌ఆర్టీసీ నందు అప్రెంటిస్‌షిప్ చేయడానికి ఆసక్తి కలిగి ఐటిఐ పాసైన వారు ఈనెల 25వ తేదీ లోపు డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ. ఎపిపిఆర్‌ఇఎన్‌టిఐసిఎస్‌హెచ్ ఐపిఐఎన్‌డిఐఎ.జిఒవి.ఇన్ అనే వెబ్‌సైట్ నందు దరఖాస్తు చేసుకోవాలని ఆర్టీసీ తిరుపతి జిల్లా ప్రజా రవాణా అధికారి(డిపిటిఓ) టి.చెంగల్‌రెడ్డి పిలుపు నిచ్చారు. మంగళవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ తిరుపతి జిల్లాకు సంబంధించి డీజిల్ మెకానిక్కుల పోస్టులు 82, మోటార్ మెకానిక్కు 6, ఎలక్ట్రీషియన్ 8, వెల్డర్ 4, పెయింటర్ 2, ఫిట్టర్ 1, సివిల్ డ్రాఫ్ట్‌మెన్ 1తో కలిపి మొత్తం 104 పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు ఒక సెట్ జిరాక్స్ కాపీలతో వెరిఫికేషన్ కోసం శిక్షణా కళాశాల, ఏపిఎస్‌ఆర్టీసీ, కాకటూరు, నెల్లూరు నందు హాజరు కావాలని తెలిపారు. వెరిఫికేషన్ కోసం హాజరయ్యే ప్రతి అభ్యర్థి 100 రూ॥లు రుసుము చెల్లించాలన్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యరుర్థులు రెజ్యూమ్‌తో పాటు ఎస్‌ఎస్‌సి మార్కుల లిస్టు, ఐటిఐ కన్సాలిడేటెడ్ మార్క్స్ మెమో, ఎన్‌సిటివి సర్టిఫికెట్, 6 నెలల లోపు జారీ చేసిన కుల ధృవీకరణ సర్టిఫికెట్, వికలాంగులైతే ధృవీకరణ సర్టిఫికెట్, మాజీ సైనికుల పిల్లలైతే ఆ ధృవీకరణ పత్రం, ఎన్‌సిసి మరియు స్పోర్ట్స్ సర్టిఫికెట్, ఆధార్ కార్డుల జిరాక్స్ కాపీలను ప్రిన్సిపాల్, జోనల్ స్టాఫ్ ట్రైనింగ్ కాలేజ్, కాకుటూరు, వెంకటాచలం మండలం, నెల్లూరు జిల్లా అనే చిరునామాకు పంపాలని డిపిటిఓ చెంగల్‌రెడ్డి వివరించారు.

## సమాజానికి మూల వారసులు..'ఆదివాసీ'లు!

### -'గిరిజన నవ సమాజ్' వ్యవస్థాపక అధ్యక్షుడు శివశంకర్ నాయక్

తిరుపతి ప్రెస్‌క్లబ్, ఆగస్టు 9 ప్రభాతవార్త: ఆదివాసులు అడవితల్లి



ముద్దు బిడ్డలే కాకుండా, ఈ సమాజానికి మూల వారసులని 'గిరిజన నవ సమాజ్' వ్యవస్థాపక అధ్యక్షుడు శివశంకర్ నాయక్ అభిప్రాయ పడ్డారు. మంగళవారం ప్రపంచ 'ఆదివాసి' దినోత్సవం సందర్భంగా స్థానిక యూత్ హాస్టల్ నందు ఆదివాసి నేతల సమావేశం జరిగింది. ఈ సమా వేశాన్ని ఉద్దేశించి శివశంకర్ నాయక్ మాట్లాడుతూ ప్రాచీన చరిత్రకు, సంస్కృతికి, సాంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనం ఆదివాసులని స్పష్టం చేశారు. ఈ ప్రపంచంలో ఆదివాసీలు లేని దేశం అంటూ లేదని, ముఖ్యంగా భారతదేశంలో గిరజనులు, ఆదివాసీలు అని అనేక రకాలుగా పిలవబడుతున్న వారికి సరైన విద్య, వైద్యం, ఉపాధి మార్గం లేక అన్ని రంగాలలో అట్టడుగు స్థానంలో ఉండటం బాధాకరమన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లయిన సందర్భంగా కేంద్ర ప్రభుత్వం 'ఆజాదికా అమృత్ మహోత్సవ్' అనే కార్యక్రమాన్ని దేశ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించుకోవడం ఆనందమే. అయితే ఈ 75 ఏళ్లలో ఎన్నో ప్రభుత్వాలు మారినా తమ ఆదివాసీల బ్రతుకుల్లో మాత్రం ఎలాంటి పురోగతి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఆదివాసి నేత వైసిపి కార్పొరేటర్ హనుమంతు నాయక్, ఎస్టీ మహిళా నాయకురాలు శ్యామలాదేవి, మాసం ఇండియా, జనార్ధన్ రాయల్, విజయ్‌కుమార్, ముని, ఎస్వీయూ గిరిజన నవ సమాజ్ నాయకుడు రాముడు, తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆదివాసి దినోత్సవం



చంద్రగిరి, ఆగస్టు 9 ప్రభాతవార్త: స్థానిక టవర్ క్లాక్ వద్ద మంగళవారం అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవాన్ని యానాదుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యానాది సంఘం నాయకులు మాట్లాడుతూ యానాదులలో 90 శాతం మందికి విద్య వైద్యం ఆరోగ్యం, ఉపాధి, అభివృద్ధి వంటివి లభించడం లేదన్నారు. యానాదుల అభివృద్ధి కోసం ఐటిడిఎ ఏర్పాటు చేసిన ప్రభుత్వం నిధుల విడుదల చేయకపోవడం శోచనీయమన్నారు. అంతకు ముందు దివంగత కొమరం భీమ్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. పరమాల గోపి, జనసేన నాయకుడు దేవర మనోహర్, తదితరులు దోర్నకంబాల సర్పంచ్ గౌతమి, కృష్ణవేణిలను ఘనంగా సన్మానించారు.

## ధ్వజావరోహణతో ముగిసిన బ్రహ్మోత్సవాలు

రేణిగుంట, ఆగస్టు 9 ప్రభాతవార్త: తిరుపతి జిల్లా రేణిగుంట మండల శివారు ఏర్పేడు మండలం పాపానాయుడు పేటలో కొలువు తీరిన శ్రీశ్రీశ్రీ ద్రౌపదీ సమేత ధర్మరాజు స్వామివారి దేవస్థానంలో చేనేత సంఘం, గ్రామస్థుల సహకారంతో జరుగుతున్న బ్రహ్మోత్స వాలు ధ్వజావరోహణతో ముగిశాయి. ఈ నెల 12వ తేదీ వరకఉ హరికథ కాలాక్షేపాలు నిర్వహిస్తామని ఆలయ మాజీ చైర్మన్ అర్జున్‌బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 152 వ బ్రహ్మోత్సవాలు దిగ్విజయంగా నిర్వహించామన్నారు. గత మహోత్సవాల కంటే ఈ సంవత్సరం అధిక సంఖ్యలో భక్తుల రావడం సంతోషంగా ఉందన్నారు. ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి, వైకాపా మండల ఇన్‌చార్జి గున్నేరి కిషోర్‌రెడ్డి, శ్రీకాళహస్తి దేవస్థానం ట్రస్టు బోర్డు చైర్మన్ అంజూరి తారక్ శ్రీనివాస్, జడ్పీటీసీ తిరుమలయ్య, ఎంపీటీసీ మునిరాజ, సర్పంచ్ లలితలకు చేనేత సంఘం తరపున కమిటీ మాజీ చైర్మన్ అర్జున్‌బాబు, ఉత్సవ కమిటీ సభ్యులు వడివేలు, వరదరాజులు, గ్రామ పెద్దలు పెద్ద సుబ్రహ్మణ్యం, మాధవయ్య, తంబా హరి, తంబా మురుగేష్ మొదలియార్, త్యాగరాజు తదితరులు ధన్యవాదాలు తెలిపారు.

## ఫరీద్‌బాబాకు విశిష్ట సామాజిక సేవ పురస్కారాలు



రేణిగుంట, ఆగస్టు 9 ప్రభాతవార్త: జబ్బార్ చారిటబుల్ ట్రస్టు ఫౌండర్, సంఘ సేవకుడు ఫరీద్ బాబాకు విశిష్ట సామాజిక సేవ పురస్కారం లభించింది. పురస్కారాన్ని ఆయన సోమవారం రాత్రి తిరుపతి మహతి ఆడిటోరియంలో అందుకున్నారు. ఆయన చేస్తున్న సమాజసేవ, కళాకారులను ప్రోత్సహించడం, కుల మతాలకు అతీతంగా దేవాలయాలకు, మసీదులకు, చర్చిలు తదితర ఆధ్యాత్మిక వ్యవస్థలకు విరాళాలు అందిస్తున్నందున గాను తిరుపతికి చెందిన అభియన్ ఆర్ట్స్ ద్వారా పురస్కారాన్ని తీసుకున్నారు. వేదికపై ఫరీద్ బాబా, ఆయన సతీమణిని ఘనంగా సత్కరించి నిర్వాహకులు పురస్కారాన్ని అందజేశారు. పురస్కారం రావడం తనకు ఎంతో ఆనందంగా ఉందని, మరింత ఉత్తేజనిచ్చిందన్నారు. సమాజ సేవ చేయాలన్న ఆకాంక్ష ఇంకా బలపడిందన్నారు. కార్యక్రమంలో రంగస్థలం నటులు ప్రముఖులు బి.ఎన్.రెడ్డి, సహార కోటేశ్వరరావు, కృష్ణ, బ్లిస్ హోటల్ అధినేత మబ్బు సూర్యనారాయణరెడ్డి, శేఖర్, దుర్యోధన పాత్రధారి గజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలతో సజ్జ రైతులకు ఇబ్బంది

విజయపురం, ఆగస్టు 9 ప్రభాతవార్త : మండలంలో రైతులకు వర్షాల వల్ల ఇబ్బందులు తప్పడం లేదు. ప్రతి రోజు వర్షం కురుస్తుండడం వల్ల రైతులు అవస్థలు పడుతున్నారు. మండలంలో సజ్జ పూత దశలో వుండడంతో వర్షం వల్ల పూత చెదిరిపోతోందని రైతులు వాపోతున్నారు. పొలంలో ప్రతి రోజు తడవడం వల్ల యంత్రాలతో నూర్పిడి చేయలేకపోతున్నామని, నూర్పిడి చేసిన పంటను ఆరబెట్టుకుంటున్నామని ఆవేదన చెందుతున్నారు. ప్రతి రోజు వర్షం వల్ల రైతులకు తిప్పలు తప్పడం లేదు.

## గ్రామీణ ప్రజలకు ఉచిత వైద్య శిబిరం

కేవీబీ పురం, ఆగస్టు 9 ప్రభాతవార్త: కేవీబీ పురం మండలంలోని కండలూరు పంచాయతీలో హనుమయ్య గ్రామంలో నెల్లూరుకు చెందిన నారాయణ ఆస్పత్రి వారిచే ఉచిత వైద్య శిబిరం మంగళవారం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో 80 మంది రోగులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దూడల మాధవరెడ్డి మాట్లాడుతూ సుదూర ప్రాంతాల్లో ఉన్న గ్రామీణ ప్రజలకు ఇలాంటి వైద్య సేవలు అందించడం వైద్యాధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో మండల అభివృద్ధికి పంచాయతీ అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని తన గ్రామమే నాకు గొప్పని గ్రామస్థులు కూడా సుర క్షితంగా ఉండాలన్నది నా కోరిక అని, అదే విధంగా మండల ప్రజలు సైతం ఆయురోగ్యాలతో ఉండాలని ఆయన పేర్కొన్నారు. అనంతరం ఈ వైద్యశిబిరానికి 80 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వీరిలో 45 మందిని ఆస్పత్రికి తరలించారు. ఈ కార్యక్రమం కల్లూరు మాధవరెడ్డి, వైకాపా నాయకులు సహకారంతో నిర్వహించారు. కార్యక్రమంలో ప్రముఖ ఆర్థోపెడిక్ డాక్టర్ ప్రదీప్ గుప్తా, జనరల్ సర్జరీ డాక్టర్ సుప్రజాకుమార్, వైద్యనిపుణులు పద్మావతి, సుజాత, వాణిశ్రీ, పీఆర్‌వో రాఘవేంద్రరావు, మండల మాజీ వైస్ ప్రెసిడెంట్ యుగంధర్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, ఎంపీటీసీ మల్లె పుష్ప, పరశు రాముడు, కల్లూరు మాధవరెడ్డి, వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## స్కాట్ విద్యార్థులకు అభినందనలు

పుత్తూరురూరల్, ఆగస్టు 9 ప్రభాతవార్త: పుత్తూరు పట్టణంలో శ్రీ ద్రౌపదీదేవి సమేత ధర్మరాజుల స్వామి తిరుణాళ్లు సోమవారంతో ముగిసింది. ఈ సందర్భంగా స్కాట్ మాస్టర్ వెంకటేశ్వర్లును ఆలయ చైర్మన్ లారీ మోహన్ ఆలయ ఆవరణలో అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుణాళ్ళలో మీరు అందించిన సేవలు అభినందనీయమని కొనియాడారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్కాట్ విద్యార్థుల చేత ప్రత్యేకమైన ఏర్పాట్లు చేశారన్నారు. కార్యక్రమంలో ఆయనతో పాటు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కాపు సంక్షేమసేన ఆవిర్భావ దినోత్సవం



పుత్తూరురూరల్, ఆగస్టు 9 ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాపు సంక్షేమసేన వ్యవస్థాపకులు, అధ్యక్షుడు, కాపు సీనియర్ నేత మాజీ హోంమంత్రి, మాజీ ఎంపీ చేగోండి వెంకట హరి రామజోగయ్య ఆధ్వర్యంలో ప్రారంభించిన కాపు సంక్షేమ సేన ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని పుత్తూరులో అంబేడ్కర్ సర్కిల్ వద్ద కాపు నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు, చాక్లెట్లు పంపిణీ చేశారు. మంగళవారం ఆవిర్భావ దినోత్సవం రెండేళ్లు పూర్తి చేసుకొని 3వ వసంతంలోకి అడుగువేస్తున్న శుభ తరుణంలో పుత్తూరులో టపాకాయలు పేల్చి సంబరాలు చేసుకున్నారు. అనంతరం బ్యానర్‌ను చేతబట్టి కాపు సంక్షేమసేన నేత శ్రీహరి రామ జోగయ్య నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేసి కోలాహలంగా వైభవంగా ఈ వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర కాపు సంక్షేమ సేన ఆర్గనైజింగ్ సెక్రటరీ పుత్తూరు జనసేన నాయకుడు గోపిరాయల్, కాపు సంక్షేమసేన రైతు విభాగ ఉపాధ్యక్షుడు రాయల్, బి.మునిరత్నం, కె.పద్మనాభం, గోపి, మునిరాజా, టి.కేశవులు, బాబు, చంద్రశేఖర్, బలిజ నాయకులు పాల్గొన్నారు.

## ప్రపంచ ఆదివాసుల గిరిజన దినోత్సవం

తిరుపతి(విద్య), ఆగస్టు 9 ప్రభాతవార్త: గిరిజన బంజార జన్ సంఘ్ ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసుల గిరిజన దినోత్సవం సందర్భంగా మంగళవారం ఐక్యరాజ్య సమితి గొప్ప అవకాశం ఇచ్చిన రోజు ఆగస్టు 9వ తేదీ అని బంజారా రాష్ట్ర అధ్యక్షుడు హరిచౌహాన్ నాయక్ తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు గిరిజన సాంస్కృతిక మహోత్సవాలు, పౌరాణిక నాటకాలు, జానపద కళలు, భరత నాట్యం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. బంజార రాష్ట్ర అధ్యక్షుడు హరి చౌహాన్ నాయక్ మాట్లాడుతూ గిరిజన సంస్కృతి గొప్పదని గిరిజన చరిత్ర చాలా పురాతనమైనదని వారు దేశానికి వెన్నెముక లాంటి వాళ్లు అని తెలిపారు. గిరిజనులు కొండల్లో, కోనల్లో వాగు వంకల్లో, అడవుల్లో నివసించేవారని, అలాంటిది మాకు ఈ రోజు నాగరికతకు దగ్గరగా గిరిజనులు నివస్తున్నాం. గిరిజనులు భారతదేశానికి వెన్నెముక లాంటి వాళ్ళం మాకు ఎన్నో అవకాశాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కల్పిస్తున్నాయని, అలాంటివి ఉపయోగించుకుంటూ దేశంలో నలుమూలల పెద్ద పెద్ద స్థాయిల్లో ఉన్నామంటే అది ఐక్యరాజ్యసమితి గిరిజనులు మీద ఉన్న ప్రేమ అన్నారు. అనంతరం గిరిజనులకు, గిరిజన నాయకులు పోకల అశోక్‌కుమార్, డాలర్స్ దివాకర్‌రెడ్డి, ప్రియాంక నాయక్, వెంకటేష్ నాయక్, చంద్రశేఖర్‌నాయక్, నాగేంద్ర నాయక్, నరేంద్ర, ఉపేంద్ర నాయక్, వినోద్‌నాయక్, అశోక్ నాయక్, గిరిజనులు పాల్గొన్నారు.

# కుప్పం మున్సిపాలిటీకి 66కోట్ల నిధులు మంజూరు



కుప్పం, ఆగస్టు 9 ప్రభాతవార్త : కుప్పం మున్సిపాలిటీ అభివృద్ధికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం 66కోట్ల రూపాయల నిధులను పరిపాలనపరంగా మంజూరు చేస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి వై. శ్రీలక్ష్మి ఉత్తర్వులు జారీ చేశారు. ఇటీవలే తాడేపల్లిలో జరిగిన కుప్పం నేతల సమావేశంలో సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కుప్పం నుంచి వచ్చిన 65కోట్ల ప్రతిపాదనలకు సంబంధించి నిధులు మంజూరు చేస్తూ రెండు రోజుల్లోనే జిఓ ప్రకటిస్తామని పేర్కొన్న విషయం విదితమే. ఈ నేపథ్యంలో ఇచ్చిన మాట మేరకు సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మాట నిలుపుకున్నారు. కొత్తగా ఏర్పడిన కుప్పం మున్సిపాలిటీకి కేవలం పన్నులు, 15వ ఆర్థికసంఘం నిధులే ఆదాయవనరులుగా ఉన్నాయి. ఈనేపథ్యంలో ప్రభుత్వం కొత్తగా 66కోట్లు మంజూరు చేయడంతో అభివృద్ధి పనులను త్వరలో చేపట్టనున్నారు. అన్ని వార్డుల్లో అభివృద్ధి పనులు చేపడతాం : కుప్పం మున్సిపల్ ఛైర్మన్ డా॥ సుధీర్ మాట్లాడుతూ ప్రభుత్వం మంజూరు చేసిన 66 కోట్ల నిధులతో మున్సిపాలిటీలోని అన్నివార్డుల్లో అభివృద్ధి పనులు చేపడతామన్నారు. ముఖ్యంగా సిసిడ్రైనేజీలు, కల్వర్టుల నిర్మాణంకు 20.81కోట్లు, నూతన బోర్లు, పైపులైన్ల ఏర్పాటుకు 3.67కోట్లు, వీధిదీపాలకు 1.54కోట్లు, అంగన్‌వాడీ కేంద్రాలు, మహిళా కమ్యూనిటీ భవనలకు 69లక్షలు, డికెపల్లి పార్కు అభివృద్ధికి 2.58కోట్లు, కుప్పం రాజావారి పార్కుకు 1.38కోట్లు, కుప్పం మున్సిపల్ నూతన కార్యాలయ భవనాలకు 4.31కోట్ల మేర నిధులు ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. నిధులమంజూరు చేసిన సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి,నిధుల మంజూరుకు చొరవ చూపిన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,ఎంపిలు మిధున్‌రెడ్డి,రెడ్డెప్ప, చిత్తూరు ఎమ్మెల్సీ భరత్, జడ్పీఛైర్మన్ శ్రీనివాసులుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కాగా నిధులమంజూరుకు కృషి చేసిన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని మంగళవారం చిత్తూరు ఎమ్మెల్సీ, జిల్లా వైకాపా అధ్యక్షుడు కెఆర్‌జె భరత్, మున్సిపల్ ఛైర్మన్ డా॥ సుధీర్‌లు తిరుపతిలో కలసి కృతజ్ఞతలు తెలిపారు.

# పేద విద్యార్థి చదువుకు ఎంఎల్ఏ చేయూత



శ్రీకాళహస్తి,ఆగస్టు 9 ప్రభాతవార్త : శ్రీకాళహస్తి నియోజకవర్గంలో పేదవారంటే నేనున్నాను ఆదుకోవటానికి అని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి ముందుకు వస్తున్నారు. శ్రీకాళహస్తిలో చదువుకొని నేడు శాసనసభ్యుడుగా ఎదిగిన బియ్యపు మధుసూధనరెడ్డి నిరు పేదల కష్టనష్టాల్లో పాలు పంచుకుంటున్నారు. ఎవరైనా చనిపోతే ఆర్థిక సహాయం అందించటం, వివాహాల సందర్భంగా మేనమామ సాంగ్యం అందించటం, కష్టజీవులకు తోపుడు బండ్లు అందించటం లాంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నారు.ఈ పథకాలు ప్రభుత్వం అందించినవి కాదు. కేవలం తన నియోజకవర్గ ప్రజల కోసం తన కష్టార్జితం నుంచి శాసనసభ్యుడు కేటాయిస్తున్నవి. అంతేకాక తాను పూర్తిగా చదువుకోకపోయినా చదువుకునే శ్రద్ధ,ప్రతిభ ఉన్న వారిని ప్రోత్సహిస్తున్నారు. సుమారు 4మంది విద్యార్థులను చదివిస్తున్నారు.

**విద్యార్థికి లక్ష విరాళం:**

శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడు మండలంలోని సీతారాంపేటకు చెందిన ఓ ప్రతిభ కల్గిన విద్యార్థి పేదరికంతో చదువుకోలేక పోతున్నట్లు శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి దృష్టికి తెచ్చారు. దాంతో స్పందించిన ఆయన తన ఉదారతను చాటుకున్నారు.ఉన్నత చదువుల కోసం రూ.లక్షలను అందించి తన ఉదారతను చాటుకున్నారు.ఏర్పేడు మండలం సీతారాంపేటకు చెందిన యాదవ విద్యార్థి బిల్లు విజయకుమార్ కుమార్తె బబిల్లు గ్రీష్మలత ఇంటర్‌పూర్తి చేసి ఉన్నత చదువులకు వెళ్ళలేక ఆగిపోయింది. గ్రీష్మలత చదువుకోవటానికి ఎంత మొత్తుకున్నా తమ కుటుంబ ఆర్థిక పరిస్థితి చాలదని తల్లి విజయ నచ్చజెప్పింది.ఈ విషయాన్ని విజయమ్మ గడప గడపకు శాసనసభ్యుడు వెళ్ళినపుడు తన ఆవేదనను విన్నవించింది. ఆ కుటుంబ ఆర్థిక పరిస్థితి ఎన్నికల్లో తనకు చేదోడువాదోడుగా నిలిచిన విజయ సేవలను గుర్తించిన ఎంఎల్ఏ ఇంజనీరింగ్ చదవటానికి రూ.లక్ష లు అందజేసారు.

## గాలుల నుంచి రక్షణకు ఛత్రస్థాపనం

తిరుమల,ఆగస్టు 9ప్రభాతవార్తప్రతినిధి: ఏడుకొండల్లో ఎత్తయిన నారాయణగిరిపర్వతంపై ఉన్న శ్రీవారిపాదాలకు మంగళవారం టిటిడి ఛత్రస్థాపన మహోత్సవం నిర్వహించింది. గాలుల నుంచి శ్రీవారిపాదాలకు ఉపశమనం కల్పించడానికి ఛత్రస్థాపన చేస్తారని పురాణాల కథనం.

## శ్రీసిటీలో హైటెక్ పోలీస్‌స్టేషన్ నిర్మాణానికి స్థలం కేటాయింపు

తడ, ఆగస్టు 9 ప్రభాతవార్త : తడకు సమీపంలోని శ్రీసిటీ పారిశ్రామికవాడలో హైటెక్ పోలీస్‌స్టేషన్ నిర్మాణానికి శ్రీసిటీ యాజమాన్యం ఒక ఎకరం స్థలాన్ని కేటాయించింది. పలు పరిశ్రమల ప్రతినిధులు, శ్రీసిటీ ఎండీ రవీంద్ర సన్నారెడ్డి కలిసి డీఎస్పీ జగదీష్ నాయక్‌కు మంగళవారం ఈ స్థలానికి సంబంధించిన రిజిస్ట్రేషన్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా తిరుపతి జిల్లా ఎస్పీ పరమేశ్వరరెడ్డికి ఎండీ రవీంద్ర సన్నారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో వ్యాపారాభివృద్ధి కోసం మంచి పర్యావరణ వ్యవస్థ ఏర్పాటు చేసేందుకు ఏపీ ప్రభుత్వం ఎప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని ఆయన చెప్పారు. ఇక్కడి విదేశీ ప్రతినిధులు, మహిళా ఉద్యోగులు, క్రియా, ట్రిపుల్ ఐటీ విద్యార్థుల భద్రతకు ప్రాధాన్యం కల్పిస్తూ పూర్తిస్థాయి అత్యాధునిక పోలీస్‌స్టేషన్‌ను ప్రభుత్వం మంజూరు చేసిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. హైటెక్ పోలీస్‌స్టేషన్ కొత్త ప్రాంగణంలో త్వరలోనే నిర్మాణం పూర్తి చేసుకొని 172 మంది సిబ్బంది అధునాతన సౌకర్యాలతో పనిచేయనుంది. మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఏపీ ప్రభుత్వ ఉన్నత విద్య మరియు సాంకేతిక విద్యా కమిషనర్ పోలా భాస్కర్, జిల్లా అగ్నిమాపక అధికారి రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## న్యూఢిల్లీలో ఎంపిలు, ప్రముఖులకు సన్మానం



వెదురుకుప్పం, ఆగస్టు 9 ప్రభాతవార్త : దేశరాజధాని న్యూ ఢిల్లీలో మంగళవారం చిత్తూరు పార్లమెంటు సభ్యులు రెడ్డప్ప,తిరుపతి పార్లమెంటు సభ్యులు గురుమ్మూర్తి, మాజీ ఎంపి జ్ఞానేంద్ర రెడ్డిలను మర్యాదపూర్వకంగా కలిసి దుశాలువతో ఘనంగా సన్మానించి పుష్పగుచ్ఛంను గంగాధర నెల్లూరు నియోజకవర్గం వైసీపీ నేత నూకతోటి రాజేష్ అందజేశారు. పార్లమెంటు సభ్యులను మర్యాద పూర్వకంగా కలిసి ముచ్చటించారు. అనంతరం శాలువలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు భానుప్రకాష్ రెడ్డి, జ్ఞానశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాద రహిత ప్రయాణమే లక్ష్యం!

### -రోడ్డుప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు -ట్రాఫిక్ డీఎస్పీ విజయశేఖర్



తిరుపతి,ఆగస్టు 9ప్రభాతవార్త: తిరుపతి నగరం శివార్లలోని ప్రధాన జాతీయ రహదారులపై రోడ్డు ప్రమాదాలు నివారించడంతోబాటు ప్రమాద రహిత ప్రయాణం సాగించేలా అన్ని చర్యలు తీసుకుంటామని తిరుపతి ట్రాఫిక్ డిఎస్‌పి విజయశేఖర్ తెలిపారు. తిరుపతి జిల్లా ఎస్పీ పరమేశ్వరరెడ్డి ఆదేశాలతో మంగళవారం రాత్రి పూతలపట్టు-నాయుడుపేట జాతీయ రహదారిపై దామినేడు నుంచి సి,మల్లవరం వరకు 11 బ్లాక్ స్పాట్‌లను గుర్తించారు. ఈ ప్రాంతాల్లో ప్రమాదాలు జరగకుండా నివారణకు తీసుకోవాల్సిన చర్యలు, సూచనలపై ఎంఆర్‌పల్లి సిఐ సురేంద్రరెడ్డి, తిరుచానూరు సిఐ సుబ్రమణ్యంరెడ్డి, ఎంఆర్‌పల్లి ఏఎస్ఐ చెంగయ్యతో కలసి పలు ప్రాంతాలను తనిఖీ చేశారు. ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న ప్రాంతాల్లో బ్లింకర్లు, సూచికబోర్డులు, బ్యారికేడ్లు, వేగనియంత్రణ చర్యలు, వాహనాల వేగనియంత్రణకు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు తదితర వాటిపై అన్ని శాఖలతో కలసి చర్యలు తీసుకుంటామన్నారు. నూటికినూరుశాతం ప్రమాదాల నివారణకు అందరి సమన్వయంతో అవసరమైన జాగ్రత్తలు తీసుకుంటామని డిఎస్పీ విజయశేఖర్ తెలిపారు.

## పుణ్యక్షేత్రం..తొండమనాడు పెరుమాళ్‌స్వామి

### - నేటి నుంచి వెంకటేశ్వరస్వామి పవిత్రోత్సవాలు



శ్రీకాళహస్తి రూరల్, ఆగస్టు 9 ప్రభాతవార్త : తిరుపతి జిల్లా శ్రీకాళహస్తికి 8కి.మీ దూరంలో టిటిడికి అనుబంధంగా వెలసియున్న శ్రీపెరుమాళ్ స్వామి ఆలయానికి ఎంతో విశిష్టత ఉంది. తొండమనాడు గ్రామం వద్ద ఉన్న ఈ ఆలయంలో వెంకటేశ్వర స్వామి ప్రశాంతముగా కూర్చుని ఉండటం గమనించదగ్గ విశేషం. స్థల పురాణ చరిత్రను గమనిస్తే పాండవ సంతతికి చెందిన కడపటి రాజైన సుదాముడు, నాగమాంబ దంపతులకు కాశి రాజు అనే కుమారుడు జన్మించాడు. సదాముడు ఓసారి అడవికి వేటకు వెళ్ళి అక్కడ కొలనులో జలకాలాడే నాగరాజు కుమార్తె సౌందర్యానికి ముగ్ధుడై వివాహమాడాలను కున్నాడు. ఆమె కూడా అందుకు అంగీకరించడంతో గాంధర్వ వివాహం చేసుకొని ఆ అడవిలోనే ఒక పర్ణశాలను నిర్మించి చల్లదనం కోస దానిపై దొండతీగలను అల్లించి కాపురముంటారు. కొంత కాలానికి వీరికి ఓ మగ సంతానం కల్గుతుంది. నాగరాజు కుమార్తె ఆ బిడ్డను నాగలోకానికి తీసుకెళ్ళి పెంచి పెద్దవాణ్ణి చేసి మీ వద్దకు పంపుతానని మీరు వెళ్ళి రాజ్యపాలనకెళ్ళమని సుదామునితో చెబుతుంది. సుదాముడు తన రాజ్యానికి తిరిగి వెళ్ళి రాజ్యపాలన చేస్తాడు. నాగరాజు కుమార్తె బిడ్డకు తండ్రి వద్ద విద్యాబుద్ధులు నేర్పస్తుంది, అన్నిరంగాల్లో ప్రావీణ్యంపొందిన తన బిడ్డను సుదాముని వద్దకు పంపాలనుకుంటుంది. సుదాముడు తమ కుమారున్ని గుర్తించడానికి వీలుగా అడవిలో పర్ణశాలపై పెంచిన దొండ తీగలను కుమారుని నడుముకి చుట్టి తండ్రి వద్దకు పంపుతుంది. నడుముకున్న దొండ తీగలను చూసి సుదామ చక్రవర్తి తన కొడుకుగా గుర్తిస్తా_డు. దాంతో దొండమానడు అనే పేరు వచ్చింది. ఆ దొండమానుడే కాల క్రమేణా తొండమాన్ చక్రవర్తిగా ప్రసిద్ధి చెందాడు. సుదామ చక్రవర్తి మరణానంతరం తండ్రి ఆజ్ఞ ప్రకారం కాశిరాజ, తొంమాన్ చక్రవర్తులు రాజ్యాన్ని రెండు విభాలుగా విభజించి పాలించారు. కాశీరాజు తన తల్లినాగమాంబదేవి పేరుతో రాజ్యాన్ని పాలించాడు. తొండమాన్ చక్రవర్తి తాను పరిపాలించిన ప్రాంతానికి తొండమనాడు అను పేరుపెట్టాడు. అప్పట్లో దీని పరిధిలో గల 40 గ్రామాలను తొండమండలంగా వ్యవహరించినట్లు తెలుస్తుంది. తొండమాన్ చక్రర్తి శ్రీ వెంకటేశ్వరస్వామి భక్తుడు. తన అన్న కాశీరాజు కుమార్తె పద్మావతి దేవిని శ్రీవారు పెండ్లాడదలిస్తే తొండమాన్ చక్రవర్తి వారి కళ్యాణం కోలహాపూర్‌లో వైభవంగా జరిపించినట్లు వెంకటేశ్వర పురాణ గాదజ చెబుతుంది. తిరుమలలోని శ్రీవారి ఆలయాన్ని తొండమాన్ చక్రవర్తి నిర్మించాడు. ఆయన ప్రతి రోజు తిరుమలకు వెళ్ళి శ్రీవారిని దర్శించుకోవడానికి స్వరంగ మార్గం ఏర్పాటు చేశాడు. కొంత ఆకానికి తొంమాన్ చక్రవర్తి వయస్సు మీదపడడంతో స్వామివారిని దర్శించటం కష్టమని స్వామికి తెలిపి ప్రతి రోజూ స్వామి దర్శించుకునేందుకు వీలుగా తన కోటలో వెలసేటటట్టు మాట తీసుకున్నాడు. అయితే స్వామి వారికి తిరుమలలోని ఆకాశగంగలో జరిపే అభిషేకం ప్రతీతి కావడంతో అందుకు తొండమానుడు సువిశాలమైన చెరువును తవ్వించి తిరుమలలోని ఆకాశగంగ, కపిలతీర్థం, ఇసుక కాలువల ద్వారా చెరువులోనికి చేరేటట్లు ఏర్పాటు చేశారు. చెరువు నుంచి కోట సమీపం వరకు ఒక ప్రత్యేక కాలువను త్రవ్వించి ఆకాశగంగతో స్వామి వారిని అభిషేకం ఏర్పాటు చేసేవారు. నేటికి స్వామివారికి అదే జలంతో అభిషకం జరగడం ఆనవాయితీగా మారింది. తొండమాన్ చక్రర్తి చేసిన ఏర్పాటుకు శ్రీవారు సంతోషించి ఇచ్చిన మాట ప్రకారం ఇద్దరు భార్యలు శ్రీదేవి, భూదేవిల సమేతంగా తొండమానుని కోటలో వెలిశారు. అప్పట్లో తొండమండలం తమిళ బాషా ప్రాబల్యం గల ప్రాంతం కావడంతో చక్రవర్తి ఇంట్లో వెలసిన స్వామి వారిని వీటిల్ ఇరందురాయ్ పెరుమాళ్ళ సా్వమిగా మారింది. ఇక్కడ ఆసీనుడైన ఇంత ఎత్తైన స్వామి వారి విగ్రహం దేశంలో ఎక్కడా లేకపోవడం విశేషం. ఇక్కడ ఆలయాన్ని తొండమాన్ చక్రవర్తి మను తిరుమలలో నిర్మించిన శ్రీవారి బంగారు ఆలయానికి ధీటుగా నిర్మించారు. అందువల్ల ఇక్కడి ఆలయాన్ని చూసే తిరుమలలో స్వామివారి ఆలయాన్ని దర్శించిన అనుభూతి కల్గుతుంది. అంతేకాకుండా ఇక్కడి నుంచి చూస్తే తిరుమల కొండ "కట్టెదుర వైకుంఠం కాణాచైన కొండా ఇక్కడి నుంచి చూస్తే తిరుమల కొండ తెట్టెలామె మహిమలే తిరుమల" అన్నచందంగా కనిపిస్తుంది. అదేవిధంగా తొండమాన్ చక్రవర్తి తర్వాతి రాజులు కూడా పూజలతో స్వామిని కొలిచేవారు. ఇటీవల గ్రామస్థులు సుమారు లక్ష రూపాయలతో కొంత మరమ్మతులు చేయించారు.

# రంగు పేలింది-వ్యాధులు ప్రబలాయి

### - నీలిరంగు నూలు కంపెనీకి అంచుల్లో డైట్
### - రోగాల బారిన పశువులు



కార్వేటినగరం,ఆగస్టు 9 ప్రభాతవార్త: రంగునీళ్ళు కలుషితమై పశువులకు,స్థానికులకు అస్తవ్యస్తమైన సంఘటన కార్వేటినగరం పంచాయతి జిల్లావిద్యాశిక్షణాసంస్థకు సమీపంలో చోటు చేసుకుంది. డైట్‌కు కూతవేటు దూరంలో రెడ్డిండ్ల గ్రామం కలదు. ఆ గ్రామంలో 4సంవత్సరాల క్రితం లుంగీలు తయారు చేసే నూలుకు రంగులు అద్దుతున్న ప్యాక్టరీని తమిళనాడు వాసులు ఏర్పాటు చేశారు. ఆ ప్యాక్టరీలో నిత్యం అధికసంఖ్యలో నూలుకు రంగులు అద్దుతుంటారు. ఆ రంగునీళ్ళు నిల్వకోసం ప్యాక్టరీ యాజమాన్యం పొలంలోనే రెండు ఇంకుడుగుంతలు గుంటలను తలపించే విధంగా తయారు చేసుకున్నారు. ఈ గుంటల్లో నీలిరంగునీరు పుష్కలంగా నిల్వ వుంది. ఈ నీళ్ళు భూమిలో ఇంకడంతో చుట్టుప్రక్కల బోర్లు, కొళాయిల్లో రంగునీళ్ళు వస్తుంది. గత కొంతకాలంగా పశువులకు జీర్ణకోశవ్యాధి వస్తుంది.లక్షలు వెచ్చించి పశువులు కొనుగోలు చేసిన వారానికి ఒకమారు వేలరూపాయిలు ఖర్చుపెట్టాల్సి వస్తుందని బాధితులు అంటున్నారు. అక్కడవాసులు రొమ్మునొప్పి,దగ్గు,జ్వరం వంటి పలు వ్యాధులతో అవస్థలు పడుతున్నారని చెబుతున్నారు. ఈ విషయంపై యాజమాన్యాన్ని అక్కడవాసులు ప్రశ్నిస్తే దౌర్జన్యాలకు దిగుతున్నారని,ఈ విషయంపై పోలీసుస్టేషన్‌కు కూడా వుళ్ళడం జరిగిందన్నారు. ఇదిలా వుండగా రంగునీళ్ళు ప్యాక్టరీకి కూతవేటు దూరంలో జిల్లావిద్యాశిక్షణాసంస్థ కలదు.డైట్‌లో 200మంది ఛాత్రోపాధ్యాయులు, ఆదర్శపాఠశాలలో 100మంది విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తున్నారు. అలాగే డైట్‌కు సమీపంలో కసవరాజుగుంట యానాదికాలనీ, తూర్పు అరుంధతివాడ,గొల్లఇండ్లు,చాకలివానిగుంట యానాదికాలని వుంది. ఈ రంగునీళ్ళు భూమిలో ఇంకినట్లయితే వేలసంఖ్యలో పశువులు, ప్రజలకు ప్రాణనష్టం జరిగే అవకాశం వుంది. జిల్లా అధికారులు నీలిరంగు ప్యాక్టరీని సందర్శించాల్సిన అవసరం ఎంతైనా వుంది.

గత నాలుగు సంవత్సరాలుగా ఈ ఇండ్ల వద్ద తమిళనాడుకు చెందిన వారు నూలుకు రంగులు అద్దే ప్యాక్టరీని ఏర్పాటుచేశారని రెడ్డిండ్ల సరోజమ్మ అన్నారు. అందులో నుంచి బయటకు వచ్చే వ్యర్థరంగులు తాగునీటిలో కలవడంతో రొమ్మునొప్పిలు,కీళ్ళనొప్పులు,జ్వరాలు వస్తుందని అన్నారు.

**కొళాయిల్లో రంగునీళ్ళు**

నూలుకు రంగులుఅద్దె కార్మాగారం ఇళ్ళప్రక్కనే ఉండడం వల్ల తాగునీటి కొళాయిల్లో రంగునీళ్ళు వస్తుందని రెడ్డిండ్ల రామయ్య అన్నారు. కొళాయి నీటిని సేవించడం వల్ల అనారోగ్యపాలవుతున్నామని,ఆవులకు జీర్ణకోశవ్యాధి వస్తుందని అన్నారు.

## శ్రీ కళ్యాణ వెంకన్నకు శాస్త్రోక్తంగా పవిత్రాల సమర్పణ

తిరుపతిరూరల్, ఆగస్టు 9 ప్రభాతవార్త: తుమ్మలగుంటలోని శ్రీకళ్యాణ వెంకన్న ఆలయంలో పవిత్రోత్సవాల సందర్భంగా మంగళవారం శాస్త్రోక్తంగా పవిత్రాల సమర్పణ జరిగింది. అంతకమునుపు పవిత్రాలను గ్రామంలో సాంప్రదాయ బద్ధంగా ఊరేగించారు. ఉదయం యాగశాలలో హోమాలు వైదిక కార్యక్రమాలు చేపట్టారు. శ్రీదేవి, భూదేవి సమేత కళ్యాణ వెంకన్నకు వేడుకగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. పాలు, పెరుగు, తేనె, చందనం, పసుపు, సుగంధద్రవ్యాలతో అభిషేకం చేసారు. అనంతరం వేదఘోష, మంగళవాయిద్యాల నడుమ కళ్యాణ వెంకన్న మూలవర్లకు, ఉత్సవ మూర్తులకు, యాగశాల, అమ్మవార్లకు పవిత్రమాలలు సమర్పించారు. సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత కళ్యాణ వెంకన్న ఆలయ మాఢవీధుల్లో విహరించి భక్తులను అనుగ్రహించారు. బుధవారం పవిత్రోత్సవాలు ముగియనున్నాయి. ఈ కార్యక్రమంలో చెవిరెడ్డి రఘునాథరెడ్డి దంపతులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ గంగమ్మతల్లికి పాలాభిషేకం - జాతరకు చాటింపు



రేణిగుంట, ఆగస్టు 9 ప్రభాతవార్త: రేణిగుంటలో నిండుగా కొలువైన శ్రీశ్రీశ్రీ గంగమ్మతల్లి జాతరకు చాటింపు సందర్భంగా అమ్మవారికి సోమవారం ఆడపడుచులు ముత్తైదువులు పాలాభిషేకం చేశారు. ఆలయ వంశపారంపర్య ధర్మకర్త, జాతర నిర్వాహక ఛైర్మన్ సోలా మల్లికార్జున్‌రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక గంగమ్మ శూలం నుంచి గంగమ్మగుడి వరకు దాదాపు 200 మంది ముత్తైదువులు, ఆడపడుచులు పాలతో నింపిన కలశం చెంబులు శిరస్సుపై ఉంచుకుని ఊరేగింపుగా వచ్చారు. గుడి చుట్టూ ప్రదక్షిణలు చేసి గంగమ్మతల్లికి చెంబుల్లోని పాలతో క్షీరాభిషేకం చేశారు. మధ్యాహ్నం భక్తులకు పేదలకు అర్బన్ సీఐ సుబ్బారెడ్డి చేతుల మీదుగా అమ్మవారి ప్రసాదాన్ని అన్నదాన రూపంలో వడ్డింపచేశారు. రాత్రికి రేణిగుంట పట్టణంలో జాతర ముందస్తు తంతులో భాగంగా చాటింపు వేశారు. వచ్చే సోమవారం గెరిగె ఊరేగింపు, మంగళవారం దేవాలయం వద్ద పొంగళ్ళు పొంగించడం, శూలం వద్ద అంబళ్ళ సమర్పణ, అమ్మవారి ప్రతిమ స్థాపన, బుధవారం శూలం దగ్గర అమ్మవారి విశ్వరూప ప్రదర్శన, అమ్మతల్లికి కుంభం అర్పణ ఉంటుంది. అదే రోజు రాత్రి గ్రామంలో ఊరేగింపు నిర్వహించి అమ్మవారిని జల్దిలో కలపడంతోజాతర తంతు ముగుస్తుందని నిర్వాహకులు తెలిపారు. తమకు సహాయ సహకారాలు అందిస్తున్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి, వైకాపా మండల ఇన్‌చార్జి పవిత్రరెడ్డి, ఎంపీపీ హరిప్రసాద్‌రెడ్డిలకు నిర్వాహకుడు సోలా మల్లికార్జున్‌రెడ్డి, కమిటీ సభ్యులు వీఆర్ రావణన్, జ్యోతినారాయణ, సుబ్రహ్మణ్యం తదితరులు ధన్యవాదాలు తెలిపారు.

## ఆకట్టుకుంటున్న ప్రొద్దుతిరుగుడు పూలు



తొట్టంబేడు, ఆగస్టు 9 ప్రభాతవార్త : పచ్చని పంటపొలాలు, ఓవైపు వరి,మరోవైపు, ఇంకోవైపు వేరుశనగ పంటలు కాకుండా ప్రత్యామ్నాయ పంటలుగా ఉన్న వంగ, వేరుశనగ, బెండ, మిరప, మొక్కజొన్న, సజ్జ పంటలు సాగుచేసే పంటపొలాల్లో కొందరు రైతులు మధ్యలో ప్రొద్దు తిరుగుడుపూలు ప్రకృతిప్రేమికులను అబ్బురపరసు _న్నాయి.మండలంలోని కొత్తకండ్రిగ, శివనాథపురం గ్రామాల్లో కొందరు రైతులు ఈపంటను వేయడంతో పచ్చని పైర్ల మధ్య పచ్చునిపూలు కనువిందు చేస్తునా _్నయి. ఈమార్గంలో వెళ్ళే వారు ఈపూలను చూడడానికి వెళ్లి ఇక్కడ ఫోటోలు తీసుకుంటున్నారు.

## రంగు మారిన నీళ్ళు.. దుర్గంధం భరించలేని జనం



శ్రీకాళహస్తి,ఆగస్టు 9 ప్రభాతవార్త : శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న రెండు కోనేర్ల నిర్వహణ పట్టించుకోవటం లేదు. దాంతో కోనేరుల్లోని నీరు రంగు మారింది. దుర్గంధ భరితంగా మారింది. అయితే పట్టించుకునే దిక్కులేదు. చుట్టు పక్కల నివాశస్థులు దుర్గంధం భరించలేక పోతున్నారు. ఆడికృత్తిక సందర్భంగా ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ప్రత్యేక నిపుణులను రప్పించి పరిశుభ్రం చేయించారు. తరువాత వదలి పెట్టారు. ప్రస్తుతం కోనేరులో నీరు నలుపు తిరిగింది. దాంతో ఆగలేదు, నీరు దుర్గంధ భరితంగా మారింది.

**ఎందుకిలా జరిగింది:**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న నారదపుష్కరిణి, వైష్ణవ కోనేరులు పురాతన కాలం నుంచి ఉన్నాయి. పూర్వం ఈ కోనేరులకు వరవ ఉండేది.అయితే 1994లో మరమ్మత్తులు చేసినపుడు వరవను మూసివేసారు. ప్రస్తుతం కోనేరులు వర్షం నీటితోనే నిండాలి. అయితే గత ఏడాది వర్షం కురిసినపుడు కోనేరు నిండింది. కోనేరుల్లో చేపలు పెరుగుతున్నాయి.నీటిని వరవను మూసివేయటంతో బయటకు వెళ్ళటం లేదు. దాంతో నీరు నిల్వ ఉండిపోతుంది. ఇటీవల కోనేరులో ఆడికృత్తిక సందర్భంగా తలనీలాలు సమర్పించే భక్తులు పూల మాలలు వ్యర్థాలు పడేసారు. వాటిని దేవస్థానం వెంటనే శుభ్రపరిస్తే బాగుండేది కానీ ఆ దిశగా దేవస్థానం స్పందించటం లేదు. దాంతో నీరు రంగుమారుతుంది. దుర్గంధం వెదజల్లుతుంది.ఇప్పటికైనా దేవస్థానం అధికారులు స్పందించి కోనేరులను శుభ్రం చేసి పవిత్రను కాపాడాలని చుట్టుపక్కల నివాశస్థులు కోరుతున్నారు.

## స్వల్పంగా పెరిగిన భక్తులు ఆలయం కళ కళ



శ్రీకాళహస్తి,ఆగస్టు 9 ప్రభాతవార్త : శ్రీకాళహస్తీశ్వరాలయంలో మంగళవారం భక్తుల సంఖ్య స్వల్పంగా పెరిగింది. 15 రోజుల తరువాత రాహుకేతుదోష నివారణ పూజలు నాలుగువేలు దాటాయి. సోమవారం రాత్రి నుంచి భక్తుల సంఖ్య పెరిగింది.దేవస్థానం అందించిన సమాచారం మేరకు 21,113 మంది భక్తులు దర్శించుకున్నట్లు ప్రకటించారు. వచ్చిన భక్తులు దర్శనాలకు ఎలాంటి ఇబ్బందుల్లేకుండా ఏర్పాట్లు చేసారు. ప్రత్యేక దర్శనం టిక్కెట్లు గురించి వివరిస్తూ రూ.200లు టిక్కెట్లు 698 విక్రయించారు. 50రూపాయల దర్శనం టిక్కెట్లు 1833 విక్రయించారు. కాగా రాహుకేతుదోష నివారణ పూజలకు సంబంధించి రూ.500ల టిక్కెట్లు 2330 రూ.750ల టిక్కెట్లు 1018, రూ.1500ల టిక్కెట్లు 313,రూ.2500 టిక్కెట్లు 273 రూ.5వేల ప్రత్యేక దర్శనం విఐపిల టిక్కెట్లు 71విక్రయించినట్లు వివరించారు. ఉదయం నుంచి భక్తుల సంఖ్య గణనీయంగాకనబడింది. ఇక అభిషేకాలకు సంబంధించి 66 మహన్యాసపూర్వక పూజలు 25 జరిగినట్లు అధికారులు ప్రకటించారు.

## రూ.2 లక్షల విలువైన కర్నాటక మద్యం స్వాధీనం

### - ఒక వ్యక్తిని అరెస్టు చేసిన చిత్తూరు రూరల్ ఎస్ఇబి పోలీసులు



చిత్తూరు, ఆగస్టు 9 ప్రభాతవార్త: చిత్తూరు రూరల్ స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో పోలీసులు మంగళవారం 2 లక్షల రూపాయల విలువైన కర్నాకట మద్యంను స్వాధీనం చేసుకొని ఒక వ్యక్తిరి అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. చిత్తూరు రూరల్ ఎస్ఇబి పోలీస్ ఇన్స్‌పెక్టర్ చంద్రశేఖర్, ఎస్ఐ మోహన్‌బాబులకు పూతలపట్టు మండలం ముత్తిరేవుల గ్రామంలో భక్తవత్సలంరెడ్డి తన ఇంట్లో కర్నాటక మద్యంను నిల్వ పెట్టుకొని విక్రయాలు చేస్తున్నాడని సమాచారం అందింది. ఈ మేరకు చిత్తూరు రూరల్ ఎస్ఇబి ఇన్స్‌పెక్టర్, ఎస్ఐ అధ్వర్యంలో ఎస్ఇబి సిబ్బంది మంగళవారం భక్తవత్సలంరెడ్డి ఇంటిపై దాడి చేశారు. ఈ దాడిలో ఎస్ఇబి అధికారులకు భక్తవత్సలంరెడ్డి ఇంట్లో 1,335 కర్నాటక క్వాటర్ మద్యం బాటిళ్ళు లభ్యం అయ్యాయి. మార్కెట్‌లో ఈ మద్యం విలువ 2 లక్షల రూపాయలకు పైబడి వుంటుందని ఎస్ఇబి అధికారులు పేర్కొన్నారు. ఈ మేరకు భక్తవత్సలంరెడ్డికి కర్నాటక మద్యం ఎక్కడి నుండి ఎలా వస్తుందనే విషయంపై ఎస్ఇబి అధికారులు కూపి లాగుతున్నారు. ఈ వ్యవహారం వెనుక పెద్ద ముఠా వుందని ఎస్ఇబి అధికారులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికి ఈ వ్యవహారంలో రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడిన భక్తవత్సలంరెడ్డిని అరెస్టు చేసిన ఎస్ఇబి అధికారులు ఈ కేసును మరింత లోతుగా విచారిస్తే అక్రమ మద్యం ముఠా గుట్టు రట్టు అవుతుందని భావించి ఆ దిశగా దర్యాప్తు చేపట్టారు.

## ఘనంగా సర్పదోష నివారణ పూజలు



రామకుప్పం, ఆగస్టు 9 ప్రభాతవార్త : స్థానిక శ్రీ వల్లీ దేవసేన సుబ్రమణ్యస్వామి ఆలయంలో మంగళవారం సర్పదోష నివారణ పూజలు ఘనంగా నిర్వహించారు. వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు హాజరై సర్పదోష నివారణ పూజలు చేయించారు. ఆలయంకు వస్తున్న వారికోసం ఆలయ కమిటీ ప్రత్యేక వసతులు కల్పించడంతో భక్తులు ప్రతివారం అధిక సంఖ్యలో హాజరవుతున్నారు.

## ఇండియా బుక్ ఆఫ్ రికార్డులో స్థానం పొందిన సాయికుమార్




సదుం ఆగస్టు 9 ప్రభాతవార్త : అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరుకు చెందిన యామల సాయికుమార్ ఇండియాబుక్ ఆఫ్ రికార్డులలో స్థానం పొందారు. ఆయన ఫోటోగ్రఫీలో ఈ ఘనత సాధించారు. చిన్నప్పటి నుంచి ప్రకృతి అంటే ఎంతో ఇష్టమైన సాయికుమార్ మొదట్లో బాడుగకు కెమెరాలు తీసుకుని ఫోటోలు తీసేవారు. అనంతరం తిరుపతిలోని ఎస్‌జీఎస్ ఆర్ట్స్ కళాశాలలో చదువుతూ ఫోటోగ్రఫీపై మరింత శ్రద్ధ పెంచుకున్నాడు. హైదరాబాదులో వీఎఫ్ఎక్స్ నేర్చుకొంటు ఫోటోగ్రఫీ చేసేవారు. హైదరాబాదులోని నిషబిత అనే సంస్థ గత నెలలో 24 గంటల్లో 27స్థానాలలో ఫోటోలు తీసి మెప్పించడంపై పోటీ నిర్వహించింది. ఈపోటీలో పాల్గొన్న సాయికుమార్ పలువిభాగాలలో ఉత్తమ ఫోటోలు అందించారు. ఈఫోటోలకు గాను ఆయనకు ఇండియాబుక్‌ఆఫ్ రికార్డులలో చోటు లబించింది. అదేవిదంగా ఆసియా బుక్ ఆఫ్ రికార్డులలో కూడా ఆయనకు గుర్తింపు వచ్చింది. వాటితో పాటు తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక శాఖ ఇతన్ని గుర్తించి అవార్డు నిచ్చి సత్కరించింది. ఇటీవల హైదరాబాదులో జరిగిన కార్యక్రమంలో అవార్డును అందించారు.

## బాలికను ఢీకొన్న ఆర్టీసీ బస్సు

చౌడేపల్లి, ఆగస్టు 9 ప్రభాతవార్త : బాలికను ఆర్టీసీ బస్సు ఢీకొని గాయాలపాలైన సంఘటన మంగళవారం చౌడేపల్లిలో చోటు చేసుకొంది. స్థానికుల కథనం మేరకు...మండలంలోని పంచాయతీ కేంద్రం పెద్దకొండామర్రికి చెందిన సుమలత(12) దుకాణానికి వెళ్ళేందుకు చౌడేపల్లి-బోయకొండ ప్రధాన రహదారిని దాటుతుండగా చౌడేపల్లి వైపు వస్తున్న ఆర్టీసీ బస్సు ఢీకొన్నది. ఈప్రమాదంలో బాలికకు గాయాలయ్యాయి. గాయపడ్డ సుమలతను చౌడేపల్లి, మదనపల్లి ఆసుపత్రిలకు తరలించగా అక్కడ ఆరోగ్య పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం తిరుపతి రయాకు తరలించారు.